గోలకొండపత్రిక

103570

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 — హైదరాబాదు—దక్కన్. — REGISTERED No. M. 2185

సంపుటము ౨ } విభవ సంవత్సర చైత్ర బ॥ ౬ బుధవారము (౧౧ ఏప్రిల్ ౧౯౨౮) { సంచిక ౯౦

స్వదేశ సంస్థానాధీశులు కోరెడి హక్కులు

స్వదేశ సంస్థానముల పరిపాలనా విధానముల గూర్చి విచారణ చేయుటకై నియమింపబడిన బట్లరు కమిటీవారి యెదుట స్వదేశ సంస్థానాధీశులు అనేక విజ్ఞాపనలను చేసికొనుచున్నారు. ఈ విజ్ఞాపనల యొక్క సారాంశములను శ్రీ హెసు ప్రతినిధి యొకరు పరోక్షముగా తెలిసికొని యీరీతిగా విశదపరచుచున్నారు.

స్వదేశ సంస్థానాధీశులు కొందరు ప్రతి సంవత్సరమును బ్రిటిషు గవర్నమెంటువారికి కొంత కప్పమును చెల్లించుచున్నారు. భారతదేశ సంరక్షణార్థమై బ్రిటిషువారు పోషించుచున్న సైన్య నివహముల ఖర్చుకై యీ స్వదేశ రాజులు కూడ కొంత ద్రవ్యమును యీయవలయునని బ్రిటిషువారు కోరుటయే దీనికి కారణము కాని, స్వదేశ ప్రభువులు తమ అధీనములో కొన్ని సేనలను ఉంచుకొని పోషించుచున్నారు. ఈ సేనలన్నియు బ్రిటిషువారికి యెప్పుడు అవసరమైతే అప్పుడు ఉపకరించవలసి యున్నవి. అది మునుంగాక, భారతదేశ సంరక్షణార్థము స్వదేశ రాజులు చెల్లించవలసినదిగా విధింపబడిన కప్పమును సాటిగా చెల్లించుటకు బదులుగా యిదివరలో ఆయా సంస్థానాధీశులు తమ రాజ్యములోని కొన్ని మండలములను బ్రిటిషు వారికి యిచ్చివేసియున్నారు. ఇప్పుడు తిరిగి క్రొత్తగా కప్పము చెల్లించవలయునని విధించుట అక్రమమని యీ స్వదేశ ప్రభువులు వాదించుచున్నారు.

స్వదేశ సంస్థానములగుండా పోవుచున్న రైలు మార్గముల వల్ల ఆయా రైలు మార్గముల తాలూకొల కంపెనీలకు వచ్చు ఆదాయములలో యుండలి భాగము కొంత బ్రిటిషు గవర్నమెంటువారికి చెందుచున్నది గనుకను, సదరు స్వదేశ సంస్థానములగుండా పోవుచున్నందువల్ల ఆయా రైలు మార్గములవల్ల వచ్చెడి లాభాదాయములలో యీ షణ్మాత్రమైనను స్వదేశ సంస్థానములకు లభించుట లేదు. కనుక ఈ అసందర్భమును తొలగించవలయునని స్వదేశ ప్రభువులు కోరుచున్నారు. తమ సంస్థాన ప్రదేశములగుండా పోవుచున్న ఆయా రైలుమార్గములమీద తమకు స్వతంత్రాధికారము కలుగజేయవలెనని కోరుచున్నారు.

కొన్ని స్వదేశ సంస్థానములకు సముద్ర తీరము ఓడరేవులు కలవు, మరికొన్నిటికి లేవు.

విదేశములనుండి ఓడరేవులలో దిగుమతియగు సరకులపై వసూలు చేయబడు దిగుమతి సుంకములవల్ల బ్రిటిష్ గవర్నమెంటువారికి ఆదాయము చాలా వచ్చుచున్నది. విదేశ వస్తువులను విరివిగా తెప్పించునట్టి వారును కొనువారును స్వదేశ సంస్థానములలో అనేకులు కలరు కనుక స్వదేశ సంస్థానముల ప్రజలుకూడ ఈదిగుమతి సుంకమును బ్రిటిషువారికి చెల్లించుచున్నారు. కాని యీ దిగుమతి సుంకపు ఆదాయములో నుండి స్వదేశ ప్రభువులకు పాలు పంచి యివ్వబడుట లేదు. ఇది అక్రమము. స్వదేశ సంస్థానములలోనికి వచ్చెడి క్రొత్త సరకులను తిరిగి శాహిరీ వసూలు చేయబడుచున్నది. కనుక యీ శాహిరీ రద్దుచేయవలయునని బ్రిటిష్ గవర్నమెంటువారు కోరెయెడల స్వదేశ ప్రభువులు సిద్ధముగానే యున్నారు. కాని ఇప్పుడు శాహిరీ వసూళ్లవల్ల వచ్చుచున్నంతే మొత్తమును బ్రిటిష్వారు తమ దిగుమతి సుంకపు వసూళ్లలోనుండి యివ్వవలయును. ఇట్లు యివ్వవలసియున్న మొత్తమును అప్పటప్పటికి సందర్భానుసారముగా మార్చుటకు అవకాశ ముండవలెను. అని స్వదేశ రాజులు కోరుచున్నారు. సముద్ర తీరము గల స్వదేశ సంస్థానముల ప్రభువులు తమ సంస్థానములో గల ఓడరేవులను వృద్ధిచేసి కొనుటకు సంపూర్ణమగు హక్కును యివ్వవలసినదిగా కోరుచున్నారు. ప్రభుత్వమువారు అట్టి రేవులలో విధించి వసూలు చేసెడి సుంకములను రద్దుచేయవలయునని కోరుచున్నారు.

నల్లమందు పండించుకొనుటకు ఆయా స్వదేశ ప్రభువులకు హక్కు యివ్వవలయునని కోరుచున్నారు. సదరు నల్లమందు చైనా దేశమునకు తప్ప యితర దేశములకు ఎగుమతి చేసికొనెదమనియు యితర దేశములలో నల్లమందుకు గిరాకీ చాలా కలదనియు స్వదేశ ప్రభువులు వాదించుచున్నారు.

ఉప్పు పండించుకొనుటకు స్వదేశ ప్రభువులకు స్వాతంత్ర్యాధికారము కావలయునని కోరుచున్నారు.

బ్రిటిషు గవర్నమెంటుతో సరిసమానమైన అధికారము గౌరవములు కావలయునని కొందరు స్వదేశ ప్రభువులు కోరుచున్నారు.

నైజాము గారు పూర్వము బ్రిటిష్వారు వశపరచుకొని యుండిన బీరారు రాష్ట్రమును తిరిగి యిప్పించవలయునని కోరుచున్నారు.

బరోడా మహారాజాగారు తమకు తిరిగి కతియావారు యిప్పించవలయునని కోరుచున్నారు.

ఎరుకలవారికి పాఠశాల

(మాడపాటి హనుమంతరావుగారు)

సికింద్రాబాదులో పిక్కెటుకు సమీపమున సుమారు ౨౦ ఎరుకల గుడిసెలున్నవి. దీనిలో సుమారు ౧౦౦ మంది జనులు నివసించుచున్నారు. వీరిచ్చట వంద సంవత్సరములనుండి వసించుచున్నట్లు తెలియుచున్నది. వీరి కులము వినగానే వీరు నేరములు చేయు జాతులని తోచవచ్చును కాని ఇప్పుడు ఎంతో కాలమునుండి వీరు బుట్టలు, తట్టలు, బండిలో వేయు జల్లలు మొదలగు వాని చేసికొని విక్రయించి జీవించుచున్నారు. వీరి బాలురును బాలికలును పెద్ద తరగతి హిందువుల యాచారణము తెలియని విద్యా గంధము లేనివారై, ఏ విషయమైన బోధనలు లేక అజ్ఞానులై యుండిరి! ఇది నేటిమాట కాదు; ఎన్నో తరములలో ఈ ప్రకారము గడచినదని చెప్పవచ్చును!

సుమారు నాల్గు మాసముల క్రిందట ఈ ఎరుకలవారి యుద్ధరణము కొరకు సికింద్రాబాదులోని ప్రజాహిత తత్పరులగు శ్రీయుత బాజీ కృష్ణారావుగారును మానవ సేవా సంఘ కార్యనిర్వాహక వర్గములో ముఖ్యులునగు శ్రీయుత శ్యామరావు గారును సార్థకనామమగు తమ సంఘము పక్షమున నొక పాఠశాల స్థాపించిరి. ఈ పాఠశాలను నేను గత శుక్రవారము నాడు శ్రీశ్యామరావుగారితో కలసి వెళ్లి చూచుట కలిగినది. ఎంతో సంతోషమైనది.

పాఠశాలలో సుమారు పదునైదు విద్యార్థులు కలరు. ఇరువదియేండ్లు బాలురును తక్కినవారు బాలికలును వీరందరికి తెనుగు వ్రాయను, చదువను, లెక్కలు చేయను నేర్పబడుచున్నది. కృష్ణశతకము, సుమతి శతకములలోని పద్యములు చదువగలరు. వేదమంత్రములతో ప్రార్థన జరుపబడుచున్నది. బాలురు ముఖకమలము ఉత్సాహవంతులుగను ఉన్నారు. బాలబాలికల ప్రస్తుత స్థితిని చూచినచో వారు హీనజాతులుగా గానవచ్చుటయే లేదు. గుడిసెలలో నుండు తలిదండ్రులందరు పిల్లల చదువు విషయమున చాల శ్రద్ధవహించుచున్నారు.

పెద్దవారందరు పగటిపూట పనిపాటలు చేసికొనుచుందురు, కనుక రాత్రివేళ్ల ఒక చోట కూడి చదువుకొనెదరు. ఈ విధముగ ఈ పాఠశాల రాత్రిందినములు పనిచేయుచున్నదని చెప్పవచ్చును.

బ్ర॥ శ్రీ నారాయణరావుగారు ఉపాధ్యాయులు వీరు బాలబాలికల విషయమున ఎంతో సంతోషపూర్వకముగ పనిచేయుచున్నారు. వీరితో పాటు అప్పుడప్పుడు బ్ర॥ శ్రీ వెంకటరామయ్యగారు కూడవచ్చి బాలురకు ఉపదేశము బోధచేసి సేవజేయుచున్నారు. ఉత్తములగు ఈ బ్రాహ్మణులిరువురును నిమ్న జాతుల వారగు తమ సోదరుల స్థితిని బాగుచేయుచుండుట ప్రశంసనీయము. ఇట్టి సేవాపలననే వారు తమ బ్రాహ్మణ కులమునకు గౌరవము తేగలరు. తమ పుట్టుకను దలచి సంతోషించినంత బ్రాహ్మణుడగు వాడు గౌరవము పొందగలడా!

గత నాల్గు మాసములలో పాఠశాల నగరము యొక్క పెద్దల దృష్టి నాకర్షించినది. విఖ్యాతులగు నొక అయ్యంగారు (హైకోర్టు వకీలు), గారు రు ౧౦౦ లు పాఠశాలకొరకు దయచేసిరి. గత ఉగాది నాడు రావు బహదురు ముద్దాల వేంకట కృష్ణయ్య గారు బాలురందరకు క్రొత్త బట్టలు (లాగులు కోట్లు) నిచ్చి ఎంతో ప్రోత్సహించిరి. పూర్వము గోలకొండ పత్రికాధిపతులుగా నుండిన శ్రీ సురవరము ప్రతాపరెడ్డి బి.ఏ.బి.ఎల్ గారి సోదరులును, దేశసేవాతత్పరులును, వదాన్యులునునగు శ్రీ సురవరము రంగారెడ్డి గారు ఈ పాఠశాలకు ఆరు నెలల వ్యయముల క్రింద రు ౧౨౦ లు వాగ్దానమొనర్చిరి. ఇట్లే ఇతర ముఖ

శయములను తోడ్పడే ఈ యుత్తమ సంస్థవిషయమున మానవ సేవాసంఘమునకు సాయమొనర్తురని నమ్మ వలసియున్నది.

ఈ పాఠశాలను స్థాపించి సుమారు (౫౦) నిమ్నజాతుల వారికి విద్యాదానమొనర్చుట గొప్ప పని యనుట నిస్సంశయము. మనము నిమ్నజాత్యుద్ధరణ మనునప్పుడు అస్పృశ్యులను మాత్రమే దృష్టియం దుంచుకొనుచున్నాము. హీనదశయందున్న ఎరుకల, వడ్డెర లంబాడీ మున్నగు జాతుల వారిని గూర్చి సాధారణముగా తలంచము. ఇట్టి లోపమును, మన సికింద్రాబాదు మానవ సేవా సంఘమువారు తొలగింపబూనుట దేశీయులందరు గర్వ పడదగిన విషయము

ఇచ్చటికి సమీపముననే వడ్డెర గూడెమొకటి యున్నది. వారిపిల్లలు కూడ విద్యాగంధము లేక యున్నారు మానవ సేవా సంఘమువారు వారికొరకును చదువు ఏర్పాటులు చేయదలంచినట్లు వినుటకైనది. వీరియుద్యమము శ్లాఘాపాత్రము

పాఠశాలకొరకు ఒక గుడిసె కట్టుకొనుటకు కంటోన్మెంటు అధికారులు ఇటీవలనే అంగీకారమొసగినారు కొలది దినములలో గుడిసె సిద్ధమగును. ఉపాధ్యాయులగు నారాయణరావుగారు ఇచ్చటనే ఎల్లప్పుడు నివసించెదరు అప్పుడు పాఠశాల యింకను వృద్ధిపొందగలదు

మానవసేవా సంఘము వారి ప్రోత్సాహమున యువకుల పెద్దలలో పలువురు త్రాగుడు మానుకొంటిమని వాగ్దానముల నొప్పుకొనినారు తక్కిన వారును కూడ క్రమముగా విడువగోరెదరని తెలియుచున్నది. ఈ సంస్థవలన, విద్యావ్యాప్తి, పరిశుద్ధత, ఎరుక బడుగుల మితవ్యయ జీవనము, సంఘసంస్కరణము, మున్నగు ఎన్నియో యుద్యమములు జయప్రదముగను, క్రియాపూర్వకముగను జరుగుచున్నవి ఇందుకు శ్రీ శ్యామరావుగారును వారి మిత్రులును [illegible]

గౌరవశ్రీ వామన నాయకు, పండిత కేశవరావు గార్లవంటి నాయకాగ్రేసరులు ఈ పాఠశాలను చూడ దగియున్నది [illegible] దేశహితము కోరువారందరు ఈ సంస్థను ప్రోత్సహింపవలసి యున్నది.

మామిడిచెట్లను పెంచుటెట్లు

మన హిందూదేశములో మామిడిచెట్లను చూడని వారుగాని మామిడిపండు పేరు వినని వారుగాని యుండరు. ఇచ్చట స్వతహా పుట్టినవానిలో నేమి, ఇతర దేశములనుండి యిచటకు తెచ్చినవానిలో నేమి, జగత్ప్రఖ్యాతి నొందిన రకరకముల మామిడిచెట్లు మన దేశమునందు కలవు మన దేశమందున్న మామిడిజాతులు సుమారు మూడువందల వరకు నున్నవి. అందు ౧౫౦ జాతులకు పైగా ప్రసిద్ధికెక్కిన రకములుగలవు ఆ రకములలోనివి కొన్ని యీక్రింద పొందుపరచబడుచున్నవి బంగినపల్లి, గుండ్రబంగినపల్లి, సువర్ణరేఖ, పెద్దసువర్ణరేఖ, జాజిమామిడి, సొరమామిడి, జంపులమామిడి, నల్లమామిడి, హైదరాబాదు నల్లమామిడి. వెనుపనస, తేనెపనస, యెర్రగోవా, నల్లగోవా, మల్గోవా, బంగారుతీగె మామిడి. ముక్కురసం పెద్దరసం చంద్రరసం, నల్లరసం, బిళ్ళరసం, ఆ మీలుపసంగ, గుండ్రపసంగ, పిమిడిగోవా, నవాబు మామిడి. ఉన్నా, పసలుఉన్నా, యేనుగుశిలకొయ మామిడి. నగరం మయిలాపురం, భూలోక సుందరి, చెన్నపట్నం పెద్దాసులు, పిలిమామిడి, గోవామ్మ, బెంగుళూరా, ఖాదర్ పసంద, గదర్యాబాదు కోలంగోవా, చిన్నరసం, ఏనుగుదంతం, కలక్టరుమామిడి, నవరత్న, జొన్నమున్న, కపుర్సల్ పసందు, పెంటగన్నేరు, రాజగన్నేరు, మామెంటు, హనుమంత మామిడి, అరగపెట్, రసపురి, గుత్తుల యెరసాలా, పెద్దమామిడి, బొబ్బిలిమామిడి, కస్తూరి, పెట్టిహారిమామిడి, కొత్తపల్లి కొబ్బరిమామిడి, అర్కపట్టు యెరసాలా, తెల్లగులాబి, అకిరిపల్లి తెల్లకాయలమామిడి, తమ్మనామిడి, తెగరంపూడి తమ్మమామిడి, బందరు బండలు, గుల్కాంద, లాడ్దు యెంద్రాసు, పంచెరమామిడి, ఈదినాటి పెద్దరామిడి, పంచదారగుత్తు, రాజామాను, చిలకలమాన, నల్లకాయల సూండ్రెసు, గొల్లపల్లి, అయ్యమామిడి, సత్తెమాను, జీరిపోతులమామిడి, పీతరసపు. యూకాయల మామిడి, అల్ఫాన్సో, లాంగ్రా, ఫజ్లా, హైదరీ, మొదలగునవి సకలదేశములందును ఫలవృక్షములలో ప్రసిద్ధికెక్కినవి మామిడిచెట్లే. అయియున్నవి ఏవృక్షమైనను ఒక్కొక్క స్వభావముగల భూమియందు ఒక్కొక్క విశేషమును పొందుచుండును ఒకచెట్టు యొక్క విత్తనములను తీసికొనిపోయి ఒకటి రాతి, మరియొకటి రేగటి భూమియందును, వేరొకటి యిసుక నేలయందును, నాటిపెట్టిన యెడల నవి యొండును, ఆకారమునందును, వర్ణమునందును, గుణమునందును వాటివాని ఫలములు మాత్రమేగాక, యెదుగుటలోను, రోగములచె పీడింపబడుటలోను, ఎరువు మొదలగు ఉపసత్తులను కోరుటలోను వృక్షములకు కూడా అపరిమితమైన భేదముకలదై వేరు వేరు విత్తనములనుండి పుట్టినట్లు కనుపించును. అనగా ఆ మార్పు చేయుటకు అయాభూముల యొక్క స్వభావమునందు గుణము. ఎంత మధురమైన పంచదారలోనైనా, ఎంతతీయని తేనెలోనైనను ఉప్పు, పులుసు, కారములలో దేనినయినను కలిపినయెడల మొట్టమొదటి మాధుర్యము నిలుచునా! నిలువక పోవుటయేగాక ఉప్పుకలసినది పంచదార కలిసిన దానితోను, పంచదార కలసినది కారముకలసిన దానితోను, రుచియందు మాత్రమేగాక రంగులోకూడ భేదము కలిగియుండునని అందరును ఎరుగుదురు అట్లే సుకేశారములు, ఉప్పులు, ఎక్కువగల భూమియందు ఫలించు పండ్లకన్న అవిలేని భూమియందు ఫలించు పండ్లు ఎక్కువ మధుర్యముగా నుండుటకు సందేహముండదు లేసు మంచినీళ్ళ పసుకోట్ల పెరుగునట్లు, ఉప్పునీళ్ళ పసుపలములయందు కొబ్బరివృక్షములు పెరగనటుల యెల్లవారికి తెలిసినయంశమే. ఉప్పునీరు పసుకోట ఏ చెట్టయినను వేసినయెడల దానిని పెంచుటకు ఎక్కువ నుండి యెంత కష్టపడి నను చివరకు తెచ్చిపోవును గాని, ఆభూమిలోనే మంచిదిగా పండునట్లు చేయుట యెట్లు అను విషయమునుగూర్చి తరువాత విచారింపవలెను. ఆ మొక్కలనాటు యుక్తకాలము మంచినీళ్ళ మిక్కిలి సానుకూలమైనది. పెద్దశాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు

మరియొకస్థలమునందు ముంచిముంచి ఫలములను తిను పాలములలో మార్పుచేసిండ పాడియున్నది మన వారిప్పుడు అవలంబించుచున్న పద్ధతి అంట్లు కట్టుట మనవారు ఇదివరకు వాడుక చేయుచున్న పద్ధతి కొమ్మలనుండి మాత్రమే అంటుకట్టుట. ఈ అంటుకట్టుటను ఇంగ్లీషులో (గ్రాఫ్టింగు) అని అందురు అదిగాక చిగుళ్ళతో అంటుకట్టు పద్ధతికూడ మరియొకటి కలదు దానినే ఇంగ్లీషు భాషలో (బడ్డింగు) అని అందురు అంట్లు కట్టుటను గూర్చి యీ దిగువ వివరించుచున్నాడను ఇప్పుడు మన దేశమందు వాడుకలోనున్న పద్ధతిని గూర్చి వ్రాయుచున్న మామిడి టెంకలను పెట్టి యొక స్థలమునందు నాటుచున్నారు అవి మొలచిన మొక్కలు సుమారు ౧౪ నెలలు వయస్సున్నపుడు పెరిగిన తరువాత ఆ మొక్కలను తొట్టెలలో [illegible] స్థలమునందు నుంచి [illegible] కట్టుటకు తగిన [illegible] అంటు పెట్టదలచిన చెట్టుకొమ్మ తీసికొని వచ్చి చుండిన చెట్టుకొమ్మగా నుండు మొక్కనుకూడ ఒక కొమ్మకు దానిని చెరి సమాంతరముగా ఉండునట్లు ఒక [illegible] గీచి [illegible] ఉండునట్లు చెప్పి ఆ పైన మైనపుబొట్టువలెనే దానికి చుట్టి పురిటానికములో దగ్గరి దగ్గరిగా చుట్టి ఆ యనుకూలముగా బిగించి కట్టవలెను ఈ దారము కట్టిన కట్టు సరిగా బిగియని యెడల అంట్లు సరిగా కలియక చెడిపోవును అట్లుకట్టిన క్రమక్రమముగా చెట్టుకొమ్మయును మొక్కయును ఒకదానితో నొకటి అంటుకొనుట కారంభించి సుమారు ౩ మాసములకు నప్పటికి పూర్తిగా అంటుకొనును. అప్పుడు క్రమక్రమముగా మొక్కయొక్క కొనలను, చెట్టుకొమ్మ మొదలును, అనగా మొక్క అంటుకట్టిన స్థలమునకు

పైనను కొమ్మను ఆ స్థలమునకు క్రిందను కోసివేయుటకు ప్రారంభింపవలెను అట్లు పూర్తిగా కోయునప్పటికి మొక్క మొదలును కొమ్మతలయును గలిగి అంటు ప్రత్యేకము గనపట్టును. ఈ విధముగా తయారు కాబడిన అంట్లను ఒక స్థలమందు తిరిగి నడుమ వేసి ౧౦, ౧౫ దినములుంచి అవతల తీసి, వేయవలసిన స్థలము వద్దకే తీసికొని వెళ్లి అచ్చట ఈ అంటుయొక్క మొదటినుండి మట్టి దిమ్మను కదలకుండా పైగోలెము కట్టుకొట్టి ఆమట్టి దిమ్మతోనే భూమిలో పాతవలెను. ఈ మట్టిదిమ్మ విరిగిపోయిన యెడల అంటునకు ప్రాణభయము కలుగును. కావున అంట్లు పాతునప్పుడు బహు జాగరూకతతో పాతవలెను ఇక రెండవ మోస్తరు అంట్లు కట్టుటనుగూర్చి వ్రాయుదును. దీనిని పైఁచెప్పిన అంట్లు కట్టుటకు పోసినట్లే నారు పోసి గోలెముల కెత్తి పై ప్రకారముగానే పెరిగిన తరువాత అంట్లు కట్టవలసిన చెట్టువద్దకు తీసికొని వెళ్లి ఆ మొక్కను ఒక ప్రక్కను ఒక అంగుళము పొడుగుగా సన్నని చాకుతో రెండవ ప్రక్కను తాకకుండునట్లును, మూడు వంతులు తెగునట్లును చీల్చవలెను చెట్టునందు నవనవలాడుచున్న చిగురు కొమ్మను చూచి ఒక అంగుళము పొడవుండునట్లు ఆ చిగురునకు క్రింద నరికి, ఆ నరికిన చోట కొనగిల మొనవలె చెక్కవలెను, అనగా ఆ చిన్న చిగురుకొమ్మ ఒకవైపు అంగుళము పొడుగునను, రెండవవైపు అరయంగుళము పొడుగునను ఉండునట్లుగా చాకుతో నెమ్మదిగా కోయవలెను. అప్పుడు ఆ చిగురు కొమ్మను ఆకోసిన భాగము మొక్క చీల్చిన సందులోనికి పోనిచ్చి ఆ పైని వెంటనే మైనపుగుడ్డ చుట్టి దారముతో బిగించి కట్టవలెను. ఈ పని చేయుట యంతయు మిక్కిలి చురుకుగలవారు తీవ్రముగలయిన సాధనములతో ఒక నిమిషములో ముగించవలెను. అనగా మొక్కకొన చిగురుకొమ్మ గాని కోసినతర్వాత నీరు తీక్కమ్మగూడదు. అతుకునప్పుడు చిగురుకొమ్మ ఆరి వడలి గూడదు మనవారు దీనిని చిగురంటు అని చెప్పవచ్చును. దీనిని కట్టుటయందు నైపుణ్యము సంపాదించిన తరువాత దినమున కొన్ని అంట్లనను కట్టవచ్చును.

పైన వివరించిన రెండుజాతుల అంటుమామిడి ఇసుక భూములయందు ౧౫ గజముల దూరములోను, తదితర గట్టి భూములయందు ౧౦ గజముల దూరములోను పాతవలెను. ఇసుక భూములయందు చెట్టు పెద్దదిగా పెరుగుటచే తదితర భూములకన్న ఎక్కువ దూరమున పాతవలసి యున్నది. ఈ మామిడిచెట్టు పెరిగిన తరువాతగూడ చెట్టుకుచెట్టు తగులకుండ నుండవలెను. సమీపముగా పాతినయెడల ఒక చెట్టుకొమ్మలు వేరొక చెట్టుకొమ్మల మీదుగా నుండుటవలన వాటికి తగిన గాలియెండ వగైరాలు తగలక పోవుటచేత కాపు కాయక పోవును. ఎడముగా నున్నయెడల గాలియెండ తగులుటచే చెట్టు అనుకూలముగా కాయును.

అంటు వేసిన తరువాత ప్రతిదినము ఉదయ సాయంత్రములయందు దినమునకు రెండు పూటలును గూడ నొక సంవత్సరమువరకు నీరుపోయు చుండవలెను. అనంతరము దినమున కొకపూట నీరుపోసిన చాలును. ఈ ప్రకారముగా మూడు సంవత్సరములవరకు నీరు పోయుచునే యుండవలెను. అప్పుడు నిక నీరుపోయ, పోయకను ఇబ్బంది యుండదు. మొక్కలను తరుచు గొప్పు త్రవ్వుచుండవలెను సంవత్సరమునకు రెండుసార్లు పెంట పెంట కాలమందు మొక్కల మొదట వేసి కప్పవలెను. ఈ పెంటవేయుటకాలములో నీరు మాత్రము పోయకూడదు. అట్లు పోసినచో వేరుమీద ఆ నీరుపై మొక్కలు క్షీణదశకు వచ్చును. చిన్న అంటులుగా నుండునప్పుడు మొక్కలు మొదట చెదలుపట్టుచుండును. గావున తరుచు మొక్కలను పరీక్షించుచు చెదలను కలుపును నుండవలెను. అంటు గలవనిచో మొక్కకు కొమ్మకు కలిపికట్టిన జాయింటు స్థలమునుండి క్రిందను చెదలు తినివేసినయెడల ఆ అంటును విడిపోయి, అంటు నాశనమగుటకు కారణమగును. మొక్కలకు చిన పురుగుకూడ ఆకులయందు ప్రవేశించి ఆకులను నాశనము చేయుచుండును. అట్టి తరుణములయందు ప్రాతఃకాలమున ఆకులపైని పడు మంచు ఆరకుండునుగాన కుమ్మర బూడిదను చెట్ల ఆకులపై జల్లవలెను. అందువలన నిదివరకున్న పురుగు నాశమై అంతటినుండి పురుగు బట్టకుండును. ఈ ప్రకారముగా అతి జాగరూకతతో అంటు పాతిన మూడు సంవత్సరములవరకు కనిపెట్టి చూచినయెడల నాలుగవ సంవత్సరమునుండి వృద్ధిపొంది మంచి పెట్టుయు ప్రతిసంవత్సరము మంచికాపు కాయుచుండును.

(తెలగ)

వివిధ విషయములు

నాభా మహారాజుగారు

ప్రవాస శిక్ష ననుభవించుచున్న నాభా మహారాజుగారి గురించి పార్లమెంటు సభలో ఏప్రెల్ ౧౩ వ తేదీన చర్చ జరుగనున్నది

శ్రీహనుమజ్జయంతి

గత శుక్రవారమునాడు సాయంత్రము ౬ గంటలవేళ లాల్ దర్వాజా సమీపమున నున్న శ్రీ పంచముఖి హనుమంతుని దేవాలయము యెదుట నొక ఉపన్యాససభ రాయ్ విశ్వేశ్వరినాథు బి.ఏ. ఎల్ ఎల్ బి. హైకోర్టు వకీలుగారి యధ్యక్షతతో సమావేశమయ్యెను శ్రీయుతులు బాపూరావు బి ఏ, శివమోహనలాలు ఎం.ఏ., మాడపాటి హనుమంతరావు హైకోర్టు వకీలు గార్లు శ్రీ హనుమంతుని జీవచరిత్రమును గూర్చి ఉపన్యసించిరి అధ్యక్షులు ఉపన్యాసముల విమర్శించి, ఉత్తమమును ప్రబోధకరమునగు ప్రసంగము గావించిరి రాత్రి ౮ గంటలకు సభ ముగిసెను

వయోవ్యత్యాసముగల వివాహములు

విశేషవయోవ్యత్యాసము గల వివాహములను (ఉదా ౧౪ ఏండ్ల లోపు కన్యకు) నిషేధించుచు అట్టివి జరిపినవో, జైలు జరిమానా శిక్షల విధించుటకును బొంబాయి ప్రభుత్వమువారు త్వరలో నొక చట్టమును ప్రవేశ పెట్టనున్నారు

బొంబాయి కార్పొరేషను అధ్యక్షపదవి

ఏప్రిల్ ౫ వ డాక్టరు దేశముఖుగారు బొంబాయి కార్పొరేషను అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి, వీరు కాంగ్రెసు సభ్యులు, వీరితో పోటీగా ఎన్నికల కభ్యర్థులై నిలిచినవారు ఇద్దరుగలరు. జమ్నాదాసు మెహతాగారును (కాంగ్రెసు సభ్యులు) డాక్టరు జన్లెగారును, (స్వాగెసివు పార్టీసభ్యులు) నుండిరి

ఎలెక్ట్రికు రైలుమార్గము

మద్రాసుకు దక్షిణపు రైలుమార్గము ఎలెక్ట్రికు మార్గముచేయుటకు రైల్వేబోర్డువారు అంగీకరించిరి ఈ నూతన మార్గనిర్మాణమునకు సుమారు రూ ౬,౭౦,౦౦౦, లు ఖర్చు కాబడును ఇందుకు ఎలెక్ట్రిక్ శక్తి మద్రాసు ఎలెక్ట్రికు సప్లయి కార్పొరేషను యొక్క సెంట్రలు పవరు స్టేషను నుండి సప్లయి చేయబడును ఈ పని పూర్తియగునో, భారత దేశములో ఎలెక్ట్రికు రైలుబండ్లు నడపు నగరములలో మద్రాసు నగరము రెండవస్థాన మాక్రమించగలదు

బండి నౌక విమానము

ఇది యొక విలంత సంమ్మేళనము. ఈ యంత్రమును మోటారు బండిగను, మోటారు నౌకగను, వాయు విమానముగను గూడ ఉపయోగించుకొన వచ్చును. దీని నొక ఆంగ్లదేశీయుడు నిర్మించెను ఇది ప్రస్తుత మాంగ్ల దేశమున ప్రదర్శింపబడుచున్నది దీనినిబట్టి ముందుముందు యాన సౌకర్యముల పరిణామము నూహించుకొన వచ్చును

భారత బీమాకంపెనీల మహాసభ

బొంబాయి ఏప్రిలు ౫ __న మహాసభలో గావింప బడిన తీర్మానములలో మొదటిది భారతీయులలో బీమా చేయువారందరును ముఖ్యముగ పరకులను భారతీయులచే స్థాపింపబడిన కంపెనీలయందే బీమా చేయవలెనని హెచ్చరించుచున్నది దేశములో అన్ని బీమా కంపెనీల వ్యాపారము ఎట్లు జరుగుచున్నదియు పూర్తిగ సంఖ్యలను దెలుపుచు ప్రభుత్వమువారు ప్రకటింపవలె ననియు, యిట్టికొన్ని తీర్మానములు కోరుచున్నవి. సభలో వివిధ సంస్థాన ప్రాతినిధ్యముగల ఒక స్థాయి సభను నియమింప బడెను దీనికి అధ్యక్షులు కె. సంతానంగారు

"భారతబీమా కంపెనీల సంఘము"

అను పేరిట ఒక సంఘము స్థాపింప బడెను ఇంగ్లు ఇండియాలో ౨౦ కంపెనీలు అప్పుడే చేరినవి. ఇంకను ౧౦ చేరనున్నవి

అతిబాల్య వివాహములు

చెంగల్ పట్టుజిల్లా పూర్వాచార పరాయణులగు హిందువులు ఈ నెల ౧ వ తేదీని కంజీవరమున టి యస్ రామస్వామయ్యరు గారి అధ్యక్షత క్రింద నొకసభ గావించి దిగువ తీర్మానముల నంగీకరించిరి

భారత శాసన సభలో ప్రవేశ పెట్టబడిన హరివిలాస శారదగారి అతిబాల్య వివాహ ములబిల్లును, మదరాసు శాసన సభలోని ముత్తులక్ష్మి రెడ్డిగారి బిల్లును యీ సభవారు ఖండించుచున్నారు.

భారత, మదరాసు, శాసన సభలలో తమ ప్రతినిధులను అతిబాల్య వివాహముల బిల్లుల నెదిరించుచు అవి చట్టములు గాకుండ చూడవలెనని హెచ్చరించుచున్నారు

ఈ సభవారు తమకీ విషయమున చాల సహాయమొనరించిన శ్రీ జగద్గురు శంకరాచార్య స్వాములవారికి (కుంభకోణము) తమ ధన్యవాదముల దెలుపుచున్నారు

కరాచి ఘోరమైన అగ్ని ప్రమాదము

ఫోలునందు ఏప్రిలు ౪ మధ్యాహ్నము ౩ గంటలకు నిప్పంటుకొని ౧౦ గంటలవఱకు మంటలు నల్లారిపోలేదు అగ్ని పర్వతము చుట్టునున్నటుల ఆ వీధులన్నియు ౩/౪ వరకు మైలు మేరబూడిద కుప్పలతో నిండిపోయినవి పోలీసు దళము వచ్చి సహాయము చేయ యత్నించిరి కాని వారి శ్రమ కొలదియే చేరువ గృహస్థుల వస్తువులు పోకుండ మాత్రము కాపాడగల్గిరి. సుమారు ౫ వేల నష్టము కలిగెనని యనుకొనుచున్నారు ముఖ్యముగా వేలకొలది ప్రత్తి బేళ్లు కాలిపోయినవి రైల్వేవారి సామానులు ౨౦,౦౦౦ వేలు పోయెను

విజయ నగరము

శ్రీ మహారాజావారి ఆజ్ఞా ప్రకారము దివానుగా పని చేయుచున్న ప్రొఫెసర్ మామిడిపూడి వెంకటరంగయ్యగారు దివానుగా నియమింప బడిరి వీరు ౫-౩-౨౮ ఉదయమున ప్రొఫెసర్ యేచూరి నరసింహంపంతులుగారికి ఛార్జి ఒప్పగించిరి

స్థానికవృత్తాంతములు

హైదరాబాదు సంస్థాన ప్రజా మహాసభ

పునాయందు జరుగనున్న హైదరాబాదు సంస్థాన ప్రజా మహాసభకు యన్ సి కేల్కార్ గారు యధ్యక్షత వహించ నున్నారని ఇండియన్ డెయిలీమెయిలు పత్రిక తెలుపుచున్నది

క్రొత్త రైలు మార్గము

కాజీపేటనుండి బల్లార్షావరకు వచ్చే నెల మొదటి తేదినుండి రైలునడచుట ప్రారంభము కానున్నది ఒక ప్రత్యేక ట్రేనులో, మొదటిసారి, కొందరు రైల్వే యుద్యోగస్థులు ప్రయాణము చేసెదరట దీని వలన దక్షిణహిందూస్థానమునుండి కాశీ, ఢిల్లీ మొదలగు స్థలములకు పోవుటకు కన్నిందముల సౌకర్యము చేకూరగలదు. ఈ మార్గము స్థాపనోత్సవము శ్రీ శ్రీ ప్రభువుగారు సలుప నున్నారని వినవచ్చెను.

అగ్ని ప్రమాదము

ఆదివారము రాత్రి పదిన్నర గంటవేళ, హైదరాబాదులో నొకబట్టల దుకాణమునకు నిప్పంటు నిప్పుచల్లార్పు యంత్రము వలన నిప్పుచల్లార్ప బడినది సుమారు వేయిరూప్యముల నష్టము కలిగినట. నిప్పుచల్లార్పుటలో నొకనికి తల బద్దలయినదట.

వేటసన్నాహములు

మన యువరాజుగారు నరసంపేట వేటకొరకన్ని సన్నాహములు సిద్ధమయినవి వరంగల్ జిల్లా మొదలు తాలూకా వారు గారు స్వయముగా నీపనులను చేయించి తిరిగిపోయిరని తెలియుచున్నది.

కోత్వాలు సాహెబుగారు

వీరి యుద్యోగ పరిమితి ఒక సంవత్సర మెచ్చించుటకుగాను, క్రొంచెగా ఇంగ్లాండుకు వెళ్లినపుడు ఆఖ్రిసారు నిచ్చియుండిరి కాని అరునెలలు మాత్రమే మనరాజుగారు ఎక్స్టెన్షను చేసిరట దానిపై క్రొంచము గారు, మరల నొకసారి విచారించిన బాగుండుననిరట

ఉపాధ్యాయుల మహాసభ

పైనుదెలిన అనివేయుబడిన హైదరాబాదు ఉపాధ్యాయుల మహాసభ ఈ నెల చివర వారమున జరుగనున్నదని మాకొంత్ర స్థానమునకు తెలియవచ్చెను

సరోజిని నాయుడుగారు

శ్రీమతి సరోజినీదేవిగారు ప్రస్తుతము మదనపల్లెకేగియున్నారు కొలది రోజులలో తిరిగి రానున్నారని తెలియుచున్నది.

శ్రేవాల ఫొటో సంఘము

హైదరాబాదు బ్రిటిషు అమెచూర్ ఫొటోగ్రాఫరు సంఘము వారి మూడవ వార్షికోత్సవము ఏప్రెల్ ౧౫ వ తేది ఆదివారము నాడు సాయంకాలము ౪ గంటలకు టౌనుహాలుకల్ నొప్పైన హాలునందు, శ్రీయుత వామనరాయక నాయికగారి యధ్యక్షతమున జరుగును

గోలకొండ పత్రిక

విభవ సంవత్సర చైత్ర బ॥ ౬

బుధ వారము

బాల్యవివాహ నిషేధము

“సోదరులారా! తేజోవంతులగు పురుష సంతతికై ప్రార్థింపు”డని వేదోపదేశమందుకు భారతీయుల విరోధించెను. కాని తేజోమతులకు మాతలు లేనిచే నారోగ్యవంతమగు సంతతి కలుగుటెట్లు. ముక్కుపచ్చలారని బాలికలకు పుస్తె కట్టుచున్నప్పుడు విజ్ఞానహీనులగు భార్యలు, వికాస దూరులగు మాతలు, నిర్బంధ బాలవిధవలు తప్ప వీరమాతలెటనుండి వత్తురు?

పుట్టినట్టుటకూడ తెలియక, మూర్తీభవించిన ప్రకృతి దేవతలవలె జీవించుచున్న జాతులలోకూడ లేని యీ ప్రకృతివిరుద్ధమగు దురాచారము హిందూసంఘము నావేశించి, పిప్పి పిప్పి చేయుచున్నది. బాల్య వివాహముల మూలమున హిందూజాతి శారీరక బలము క్షీణించిపోవుచున్నది; మనోవికాసము మరుగుపడిపోవుచున్నది; నైతికదృష్టి సంకుచితమగుచున్నది; దాంపత్య సౌఖ్యము మృగ్యమగుచున్నది, సంఘ శాంతిలోపించుచున్నది. ప్రతిసంవత్సరము నీ ఘోర పిశాచమునకు వేలకొలది యమాయక బాలికలు బలియగుచు, తమ యౌవనజీవనము దుర్భర దుఃఖములో గడుపుచున్నారు. మూఢ విశ్వాసములకు బలియగుచున్న విధవల ఖ్యాతి నానాటికి పెరిగిపోవుచున్నది. ౧౯౨౧ నాటి జనాభా ప్రకారము, ౫ సంవత్సరముల లోపలనే భర్తలను గోలుపోయిన వారు ౧౫౩ వేలమంది; ౫ నుండి ౧౦ సంవత్సరముల లోపువారు ౧౦౨ వేలమంది; ౧౦ నుండి ౧౫ వత్సరముల వారు ౨౭౯ వేలమంది. మొత్తము మీద స్వయంకృతాపరాధమేదియు లేకనే దుర్భర వైధవ్య దుఃఖము ననుభవించు చిన్నవారు ౩౨౯ వేలమందిగలరు. తమవారల కంటినీటిచే తడిసిబట్టిన వారి యుసురులు తగులుచున్నంతకాలము హిందూజాతికి శుభము చేకూరదు.

బాల వితంతువుల వివాహము చేసినచో ఆర్యధర్మము లడుగంటి పోవునని పూర్వాచార పరాయణులు గగ్గోలు పెట్టుదురు. కాని ఆర్యధర్మములను శ్రద్ధతో పాటించుటకు ప్రోత్సాహ మొసగుచు ఆర్యగ్రంథములకు వన్నెదెచ్చు వివాహవిధానమును ఈ పూర్వాచార పరాయణులేల యంగీకరింపరో తెలియకున్నది.

ఈ పూర్వాచార పరాయణుల మనోతత్వము కడు విచిత్రమయినది. చీమలకు నూకలు వేయుదురు; పాములకు పాలుబోయుదురు; పిట్టలకు ధాన్యము జల్లుదురు; గోరక్షణకయి ప్రాణము లర్పింతురు, కాని తమ కూతురుబిడ్డలు కలకాలము దుఃఖమున మునిగియుండ నించుకేనియు చలింపరు. ఇతరు లెవరైన ఈ అనాథబాలికల కన్నీటి వెతలబాప ప్రయత్నించినచో వారిపైబడి హింసింతురు. వీరు బాల్యవివాహమును నీతితో ముడిపెట్టెదరు ఈ నీతిని మతముతో పెనవైతురు. ఈ మతమను కొరడాను బుచ్చుకొని స్త్రీజాతి నంతటిని బాదుకొట్టుచున్నారు. వారి శరీర పాటవము నణచివేయుచున్నారు, స్వాభిమానము చంపివేయుచున్నారు, మనో వికాసము మూలద్రొక్కుచున్నారు.

కాని యీ దురాచార దాస్యుల యధికారము చిరకాలము సాగనేరదు. హిందూసాంఘికులు మేలుకొని, యీ సాంఘిక దౌర్జన్యములను బాపుటకై సత్వరముగ ప్రయత్నించిననే గాని, హిందూసంఘము సంతోషమని మొసలంబు కంచివైచి కలవరపడును యువతీయువకుల తిరుగుబాటు జరుగగలదు. సామాన్యముగా యోచించినను ప్రతివానికి ఉత్తమ సాధ్వులు, వీరమాతలు కాగల కోమలాంగుల శాంతి సంతతములగు జీవితములు శుష్కజీవితములుగను, నిరర్థకములుగను, పరిణమించుట జూచి సహింప జాలరు. జాలిగుండె గలవారెవ్వరును ఈ ఘోర పాపమును కనులారజూచి సైరింపలేరు.

బాల వితంతువుల సమస్య నశించిపోవలెనన్న బాల్య వివాహములు నిషేధించుటయే యత్యుత్తమమగు మార్గము. దీనికి మొదటి మెట్టుగ ౧౯౨౭లో నిషేధ వయోపరిమితిని ౧౨ నుండి ౧౪ సంవత్సరములకు హెచ్చింపవలసినదని ఢిల్లీ శాసనసభలో సర్ హరిసింగుగౌరుగారు రుపపాదించిరి. అప్పుడు ప్రభుత్వమువారు తటస్థులుగనుండి, యీ తీర్మానమును దేశమందలి వివిధ సాంఘికుల యభిప్రాయ ప్రకటనకై నానారాష్ట్రములకంపిరి. మొత్తము మీద దేశములో నధికసంఖ్యాకులు దీనికనుకూలముగనే యభిప్రాయమిచ్చిరి. మొన్నటి శాసనసభ యిందును ముందుకింకొక అడుగు వేసెను. గతనెలలో హరవిలాస శారదాగారు ౧౮ ఏండ్లలోపల బాలురకును, ౧౪ ఏండ్లలోపల బాలికలకును వివాహము చేయుట న్యాయవిరుద్ధమనియు, దండనీయమనియు ప్రతిపాదింప అది సభవారిచే యంగీకరింపబడెను. ఇది దేశీయుల యభిప్రాయముకొరకై త్వరలో ప్రకటింపబడును. అన్ని ప్రాంతీయులవారును దీనికి ప్రోత్సాహ మొసగి హిందూసంఘమును తేజోవంతముగ జేయుదురని నమ్ముచున్నాము.

పరిపూర్ణముగ అంగవికాసము నొందని బాలికలను సంరక్షించుటకై యింతకుముందే వివిధ దేశీయ సంస్థానములలో శాసనములు గలవు. బరోడాలో బాలురకు ౧౬ లోపలను, బాలికలకు ౧౪ లోపలను వివాహములు నిషేధించి యున్నారు. కాశ్మీరమునందు కూడ నిట్టి శాసనమే విధింపబడి యున్నది. గొండాల్‌కోట, మైసూరు, ఇండోరు సంస్థానములలో నిట్టి చట్టములే కలవు. రాజకోట సంస్థానములో రెండు నెలలక్రిందటనే బాలికలకు ౧౪ను బాలురకు ౧౮ను వివాహయోగ్య వయస్సుగ శాసింపబడెను. ఇట్లీసంఘ సంస్కార విషయమున దేశీయ సంస్థానములు ముందంజవేయుచుండుట ప్రశంసార్హము.

నిజాం రాష్ట్రమునకు కూడ బాల్య వివాహనిషేధ శాసనమొకటి అత్యవసరము. మన రాష్ట్రములో నేటికి ౫౦౦ బాలికలకు ౧౫ సం॥ లోపలనే వివాహము జరుగుచున్నది. అందుచే బాలవితంతువుల సంఖ్య కూడ ప్రబలముగ నున్నది. మొత్తము మన రాష్ట్రములో పదిన్నర లక్షల విధవలు గలరు వీరిలో సుమారు ౪ లక్షలమంది ౧౫ సంవత్సరముల లోపువారే. కాబట్టి స్థానిక స్త్రీ సంఘములొక బాల్య వివాహనిషేధసంఘ మేర్పాటుచేసి, ఢిల్లీలో నుండు మహారాణి గారిచే స్థాపింపబడిన కేంద్రసంఘముతో సంబంధము నేర్పరచుకొని, ప్రజలలో నీవిషయమయి ప్రచారము సలిపి, నిజాము ప్రభుత్వము వారికి మహాజరులంపి, ఈ దురాచారమును మాన్ప ప్రయత్నింతురని ప్రోత్సహించుచున్నాము.

విశేషములు

పూవులు-స్టీమరుల నాపుట

మానవుని నిర్మాణ శక్తిని, బుద్ధి కుశలతను నిరసించు శక్తులను ప్రకృతి అప్పుడప్పుడు ప్రకటించును. అతి క్షుద్రములగు వస్తువులే ఒక్కొక్క సమయములో ప్రబల శక్తి సమేతములుగ పరిణమించును. అట్టి వానిలో మిస్సిసిపీ నదీ ప్రవాహమున తేలియాడుచుండు హైసింతు పుష్పములు. ఇవి ఒక్కొక్కప్పుడు మైళ్ళ కొలది దిట్టముగ గుమిగూడి పడవలు, ఓడలు, స్టీమరులు మొదలగువాని ప్రయాణము నిరోధించును. ఈ పూలతో లతలు అలముకొని వేసియు పెనవైచుకొని ప్రవాహమున కొట్టుకొని పోవుచుండును. వీటిని నరికి ఓడలకు దారి సరిచేయుటకయి ఒకప్పుడు కోట్లకొలది రూపాయిలను వెచ్చించుచుండిరి. కాని ఈ లతలు మరల అతి శీఘ్రముగ పెరిగి పోవుచుండు. దీనివలన మిక్కిలి బాధ కలుగుచుండెను. అందుచే వీనిపైని ఆర్సెనిక్కు విసిరి జల్లి లతలను జంప బూనుకొనిరి. కాని దీనివలన నది జలములు విషమయములగుచుండెను. ఈ పద్ధతిని కూడ మానుకొని ధూమ శకటముల నుపయోగించుచున్నారు. ఒక పడవకు ముందు గొట్టములుండును. దీనినుండి వేడి యావిరి విడిచి వెంటనే లతలను, పుష్పములను, విత్తనములను చంపివేయును.

నీటి తెరలు

ప్రతి నాటకశాలలో నాట్యరంగమునకు ముందు రంగు రంగుల చిత్రములుగల గుడ్డలతో తయారు చేసిన తెరలుండును. కాని ఫిలడెల్ఫియా (అమెరికా) నగరమున మొదటి రంగమున కొక వింతయగు తెర సిద్ధము చేసి యున్నారు. రంగమునకు అడ్డుగనొక నీటిగొట్టము పెట్టి దానికి సన్నని రంధ్రములజేసి, వానినుండి సన్నని నీటిధారల విడుచుచు రంగురంగుల గుణకాంతుల నీటితెరపై ఎగరనాడి వింత సొబగులీనునట్లు జేయుదురు. నాటకము జరుగునంత కాలము, రంగము బయలుపరచుట కొక మీటనొక్కి జలధార మాపుదురు. తెరవవలసినచోట మరల నీటిని ప్రవహింప జేయుదురు.

[illegible] మాటలు

ఆఫ్రికా దేశమునకు చెందిన పిట్టయొకటి గలదు. ఈజాతి పిట్టలకు సుమారు 3 వందల మాటలు గలవు. ఇవి పాటలు పాడక మాటలు మాట్లాడును. ఇట్టి పిట్టనొక పరిశోధకుడు పెంచుచున్నాడు. ప్రతి దినమున ఈపిట్ట ఉదయమున నొక గడువు మీరక లేచును. సుమారు ౧౮ నిమిషముల కాలము బట్టి ఆ మాటలు మాట్లాడును. ఈ ప్రాతఃకాలపు ఉపన్యాసమునే యిట్లు చెప్పుచుండును. తిగితర మాటలలో, ఒక దినము విన్నమాట మరల ఎన్నియో దినములను గాని పలుకదు.

సాలీడు రాజు

సాలెపురుగు లన్నిటిలో పెద్దపురుగు సుమత్రా దీవిలో గలదు. దీని శరీరము మట్టుకొలత ౯ అంగుళములు దీని కాళ్లపొడుగు ౧౪ అంగుళములు

భూమిక్రింద రోడ్లు

లండను, చికాగో, న్యూయార్కు మున్నగు నగరముల జనసమ్మర్దముగల ప్రదేశములందు శకటముల కొరకు ప్రత్యేకముగ భూమిలో త్రవ్వబడిన మార్గము లుండును. లండను నగరమున థేమ్సునది క్రిందినుండి యొక మార్గము త్రవ్వబడి కలదు. న్యూయార్కులో హడ్సనునది క్రిందనుండి 1¾ మైళ్ల పొడుగు గల మార్గమొకటి గలదు. ఇది మోటారు కారుల కొఱకై మాత్రమే. ఈ సొరంగములో వచ్చుబండ్ల కొకటియు పోవుబండ్ల కొకటియు రెండు మార్గములు గలవు. ఎలక్ట్రిక్కు వీవనల మూలమున అందులో గాలివిసరునట్లు చేయుదురు. పొగను గొట్టముల మూలమున బయటకు బోవును.

అల్యూమినియమునకు పోటీ

అల్యూమినియముతో తయారు చేసిన గ్లాసులు, గిన్నెలు, చెంబులు ప్రతియింటను గలవు. కాని ఈ పదార్థమునకు మించిన పదార్థ మింకొకటి నేడు కనిపెట్టినారు. ఇది బెరిలియము. లోహములను గనులనుండి త్రవ్వునప్పుడు చెత్తగా పారవేసిన కుప్పల నుండి దీనిని సిద్ధము చేయుచున్నారు. ఇది అల్యూమినియమువలె ఉప్పునీటి వలన చెడిపోదు. ఇది పనుబట్టిన కొలదియే తళతళ మెరయును.

ఉపవాసములు

తేళ్లు తిండిలేక ౩౬౫ దినము లుండగలవు. పాములు ౧౮ నెల లుండగలవు.

లండను నగరపు పైపులు

లండను నగరము ప్రపంచ నగరము లన్నిటిలో పెద్దది. నగరవాసుల నివాసములకై ౬౫౭౭ మైళ్ల పొడుగుగల నీటి గొట్టములు వేసికొని యున్నారు.

యంత్రములు

ఇంగ్లండులో పరిశ్రమల యభివృద్ధి యిప్పటి వైజ్ఞానికులచె తయారు చేయబడుచున్న యంత్రములపై యాధారపడి యున్నది. ఒక యంత్ర నిర్మాత తాను తనపేరిట రిజస్టరు చేయించుకొనుట ౧౯౨౭ సంవత్సరమున యిట్టివి 33 వేలు జరిగెను?

కొప్పు పెరిగిన విధవలకు పెండ్లి

ఉత్తర అమెరికాలో ఒక తెగ జాతియును గలదు. వీరిలో స్త్రీ విధవ కాగానే కొప్పును కత్తిరించి వేయుదురు. ఆకొప్పు మరల మొదటివలె పొడుగుగ పెరిగినంతవఱకు వివాహము చేసికొనుటకు వీలులేదు.

గాజుకండ్లు

కండ్లు పోయినవారు కృత్రిమకండ్లు పెట్టుకొనుట చాల ప్రాచీనకాలమునుండి వచ్చుచున్నది. క్రీస్తుపూర్వము ౫౦౦ సంవత్సరములకు ముందే తయారుచేసిరి. ఆ జనములలో ఎముకల మీద దానిపై కన్నును చిత్రించి అతికించుకొనుచుండిరి. రానురాను ఈ పరిశ్రమ వృద్ధిచెంది గాజుకండ్లు తయారయ్యెను. కాని యివి నిశ్చలముగ నుండుటచే మానవులు గుర్తించుచుండిరి. కాని నేడు శస్త్రవైద్యులు నాశనము సిద్ధము చేయుచున్న గాజుకన్నులను కృత్రిమములుగా నెవ్వరు గుర్తింపజాలరు. అవి సహజమైన కన్నుయొక్క ప్రమాణము రంగుగలిగి, తిరుగుచు సహజముగా ఇటునటు చలించును. కను రెప్ప కూడ కదలునట్లు చేసినపుడు కనురెప్పతో సరిగి మూసికొని పోవును.

వీనినెవ్వరు గుర్తింపజాలరు. కండ్లనొప్పిగల యొకడు వైద్యశాలకేగెను. అతని కన్నొకటి కృత్రిమమైనది. కాని యచ్చటి వైద్యుడు గుర్తింపలేక అందులోకూడ మందువేయుట కర్తవ్య మయ్యెనట! ఎంతచెప్పినను నమ్మక, దానిని తాకిచూచి యప్పుడా తనిని విడిచి పెట్టెనట!

చిలుకలు, కుక్కలకొఱకు కూడ ఇక కన్నులను తయారు చేయుచున్నారు. కుక్కలలో నేది అందమైనదో కనుగొనుటకు పందెములు జరుగుచుండును. ప్రత్యేకాంగమును పరీక్షించి అందమైనదానికి బహుమతి ఇత్తురు. ఒక గ్రుడ్డి కుక్కకు ఈకన్ను పెట్టించిరి. దాని అందమునకు బహుమతి గ్రుడ్డిదనము బయలుపడక, దానికి బహుమతి వచ్చెనట!

౭,౨౭,౦౦౦ క్రొత్త మోటారుకారులు

అమెరికాలోని మాడిసన్ స్క్వేర్ తోటలో మోటారుకార్ల ప్రదర్శనము జరుగుచున్నప్పుడు ఈ సంవత్సరము ౭,౨౭,౦౦౦ క్రొత్త మోటారుకార్లు తయారుచేయుటకు అవసరము వచ్చినదనియు పరదేశముల కిదివరకు మోటారుకారుల లెక్కలకన్న జాబితాలో చేరలేదనియు వెల్లడి చేయబడినది.

ఆక్స్‌ఫర్డు ఇంగ్లీషు డిక్షనరీ

ఆక్స్‌ఫర్డు ఇంగ్లీషు డిక్షనరీయొక్క పనిని 1884 సం||మున ప్రారంభించిరి. అది యిప్పటికి ముగిసినది. ఇది సంపూర్ణమగు నప్పటికి 30000 పుటలు అచ్చాయినవి. దీనియందు 14000 పదములు గలవు.

మోయలేనన్ని బిరుదులు

జార్జి సార్వభౌముని తనయుడగు యువరాజునకు "మాస్టరు ఆఫ్ మర్చంటు నేవీ అండు ఫిషింగ్ ఫ్లీట్స్" యను పదవిని యొసంగిరి. యువరాజు గారికి పెక్కుపదవులు గలవు. వారి సంపూర్ణనామము "హిజ్ రాయల్ హైనెస్ ఎడ్వర్డు అల్బర్టు క్రిస్టియను జార్జి ఆండ్రూ పాట్రిక్ డేవిడ్, కె. జి., పి. సి., కె. టి., జి. సి. ఎస్. ఐ., జి. ఎం. ఐ. ఇ., ప్రిన్సు ఆఫ్ వేల్సు, ఎర్లు ఆఫ్ చెస్టరు, డ్యూక్ ఆఫ్ కార్నువాలు, డ్యూక్ ఆఫ్ రోత్సే, ఎర్లు ఆఫ్ కారిక్, బేరన్ ఆఫ్ రెన్‌ఫ్రూ, లార్డు ఆఫ్ దిఐల్సు అండ్ గ్రేట్ స్టివర్డు ఆఫ్ స్కాట్లాండు"

గ్రామ సమాచారములు

మెదకు

విద్యాశాఖ డైరక్టరుగారి వెండి తట్టికై పేద పంతుళ్ల ప్రపన్ను

ఖాన్గీ పాఠశాలలపై బ్రహ్మాస్త్రము ప్రయోగించిన అయ్యగారికి విందొసగుటకుగాను, క్రింది యుద్యోగస్థులకు పది దినములు పస్తు.

(స్వకీయవిలేఖరి)

మొన్న మెదకు సర్కిల్ విద్యాధికారిగారొక సర్క్యులర్ జారి చేసిరని తెలియుచున్నది. అందు ద్వారలో నుపకార వేతనము (వజీఫా) గైకొని స్వదేశమునకు బోవుచున్న విద్యాశాఖ డైరెక్టరు గారికొక వెండితట్టి (Casket) నిచ్చి సన్మానించుటకు, వారిపేరట కొన్ని విద్యార్థి వేతనము లేర్పాటు గావించుటకు, వారికి వారి వారికి విరాళమిచ్చుటకు వారి సేవా ప్రశంసా సూచకముగ ప్రత్యుపాధ్యాయుడు తన వేతనములో నూటికి ఐదింటికంటె నెక్కుడుగాని భాగము నీయవలెననియు నిందేమియు బలవంతము లేదనియు సెలవిచ్చి యున్నారు. ఎవరివారి యనుకూలమును బట్టి వారి యిష్టముపై విరాళ మొసగుటకు మాకు [illegible] తమ క్రింది యుద్యోగుల పైకముతో జేబు [illegible] హెడ్మాస్తరులు మరే విచారము లేక నూటికి ౧౦ చొప్పున వసూలు జేయుచున్నారు. కొందరు ముందు వెనుక లాలోచించుచు నాడు కొందరు [illegible] ఎక్కువగా వసూలు చేయుచున్నారు. కొన్ని [illegible] యుపాధ్యాయ [illegible] కొలది జీతములు పొందు పెద్ద కుటుంబములతో శరీరాత్మల నొక్కటిగా నుంచుకొనుచున్న బీద యుపాధ్యాయు [illegible] పిడుగు పాటులేక [illegible] ఇచ్చి యుపవాసము లేక [illegible] ఖాన్గీ పాఠశాలలపై బ్రహ్మాస్త్ర ప్రయోగము గావించిన వారికయ్య సాగనంపుటయే యుచితము.

కాలమానము

ఎండలు చైత్ర మాసారంభమునుండియే తీక్ష్ణముగా కాయుచున్నవి. అంతటంతట మేఘములు [illegible] కొలది కొలదిగ వర్షించుచున్నవి [illegible] పంటలకు నష్టము కలుగలేదు [illegible] చెట్లయాకుల [illegible] పైరుల [illegible] చెఱువులలో [illegible] నిరుక [illegible] ఇప్పుడు [illegible] పంట [illegible] మొదలిడిరి.

పిడుగుపాటు

శనివారమునాడు సాయంత్రము మహోత్పాతముతో మేఘము వాకసము నావరించెను. పెద్దవర్షము కురియునని యెల్లరనుకొనిరి. చిటపటమని చినుకులు రాలుట మొదలయ్యెను. ఒక్కపెట్టున నావులు పగులునట్లుగా, గుండెలవియునట్లు నదరుపాటున నొక పిడుగు కావలిచేనులో దనచేను మేయవచ్చిన పశువువల్ల కావలికి వచ్చినట్టి బీదమాలని ప్రాణము నిలువునగొనియె. ఇట్టి యనాయుధమయిన నాయకుని యొక ప్రయోజనకారియయిన కష్టజీవిని గోల్పోయెను. ఎంతమంది బీదల గొట్టితివి బలిసిన వారు దొరికి యుండకపోయి యుందురు?

గురిటికాలు

మా నిలయాధ్యక్షులయిన శ్రీయుత మొదిర లక్ష్మయ్య గుప్త గారు కార్యార్థమై గుర్మిటికాలు వెళ్లియుండిరి. ఆ యూరి ప్రజలు ధనికులును, విద్యావంతులును, యుదార స్వభావులై యున్నారు. ఈ వణిక్ప్రముఖులు తమ యూరనొక వాచనాలయము స్థాపించుటకై శ్రీయుతులు ప్రోత్సహించి శ్రీయుత డాక్టరు నారాయణ రావుగారి యాజమాన్యమున నొక సభ సమావేశపఱచి ,,శివానంద వాచనాలయము" ను పేరనొక వాచనాలయము స్థాపింపజేసిరి. సభయందే శ్రీయుతులు గృహ [illegible] విరాళ మొసగి యందరికిని మార్గదర్శకులయిరి. ఈ క్రింది విధముగ తేర్పాటులు గావింపబడిరి.

౧ శ్రీయుత కామినినారాయణ గుప్త గారు అధ్యక్షులు
౨. శ్రీయుత బెన్న బసవయ్యగారు ఉ॥ అధ్యక్షులు
౩. ,, ఉప్పని రుద్రప్పగారు కార్యదర్శులు

కార్య నిర్వాహకులు

౧ శ్రీయుతులు సారస బసప్పగారు
౨ ,, చుర్కాప్ప బండగారు
౩ ,, మనికొండ మోనప్పగారు
౪ ,, చిప్ప నాగప్ప
౫. ,, గుమ్మడాల వీరబసవప్పగారు
౬. ,, చందాపురము గుండప్ప ,,
౭ ,, గద్వాలమల్లి కార్జునయ్య ,,
౮. ,, ఉడుములగి [illegible]నారగడ్డయ్య ,,
౯. ,, బూది వీరయ్యగారు
౧౦. ,, [illegible]బన్నప్పగారు
౧౧. ,, శివప్ప బిణగారు

హనుమంత గుప్తగారు

శ్రీయుత సురపురం మల్లప్ప గుప్త గారి యగ్రజులు శ్రీయుత సురపురం హనుమంతప్ప గుప్త గారు కీర్తిశేషులైరని విశదపఱచుటకు చింతిల్లుచున్నాము. కీ. శే. ఆవారియాత్మకు భగవంతుడు శాంతిచే కూర్చి యాత్మీయులకు సుఖోప శమన మొసగుచుగాక. కీ శే. ఉదార స్వభావులును విద్యాభిమానులై యుండిరి. వీరియాజమాన్యమున విజ్ఞాన సర్వస్వ గ్రంథాలయము నారాయణపేటలో నడుపబడుచుండెను. వీరి సోదరులైన మల్లప్ప గుప్తగారు కార్యదర్శులు.

ఇట్లు
బుధజన విధేయుడు
పి. పాండురంగయ్యగుప్త

ఖిలేషాపురము

స్ఫోటకము ప్రబలుచున్నను పరామర్శించు దిక్కులేదు.

జనగామ మెడికల్ ఆఫీసరుగారు నిద్రనుండి మేల్కొందురా?

(ప్రత్యేక విలేఖరి)

స్ఫోటకవ్యాధి మా ప్రాంతములలో ప్రబలి చాలా కాలమునుండి వేల జనముల బొట్ట బెట్టుకొనుచున్నను టీకాలు తీయించుకొను ప్రశంసయే లేదు. మా గ్రామములో నాది హింగువుల గూడెమున యిది భీకరముగనున్నది. కంచెనపల్లి, నిడిగొండాది గ్రామములలో సగటుకు దినమొకడు కాలము చేయుచున్నారు. దీనులయందు పై కనుణించి టీకాలుతీయువారిని [illegible] పంప జనగామ మెడికల్ ఆఫీసరుగారిని వేడుకొనుచున్నాము.

కాలమానము

ఎండలు మెండుగా గాయుచున్నవి. నీళ్లులేమిని కొంతపైరు తలలవాల్చుకొన్నది. మఱీ కొంతపైరు కోయబడుచున్నది. బట్టలుగుకి నీరు లభించుట మర్లభముగా నుంటచు మహారోగములు ప్రబలునోయని భీతి పొడగట్టుచున్నది.

మనవి

చిలకమర్తి లక్ష్మీ నరసింహ కవి షష్టిపూర్తి సంఘము తరపున నిజాము రాజ్యములో గోపెల్లి సత్యనారాయణగారు సంవత్సరము నుండి మా యేజంటుగా పనిచేయుచున్నారు. ప్రత్యేకించి నిజామాంధ్రులకుగాను సంపూర్ణ గ్రంథావళి ప్రతులు ౧౨౪ అనగా ౩౧౦౦ రూపాయిలు విలువగల గ్రంథములు ఆయన ద్వారా బట్వాడా చేసియున్నాము. ౯ సంపుటము లు మాచందాదారులకు ముట్టినవి ౫ వ సంపుటము మాత్రము సిద్ధమై బట్వాడా నిలచియున్నది. కాని యింతలో బంపిన సత్యనారాయణగారి జమాఖర్చు పత్రికను బట్టి ఆయన ౧౧౨౦౦ లు వసూలుచేసి ౧౧౧౫ రూపాయిలు మాకు పంపినట్లు తెలుచున్నది. ౧౯౩౭ సంవత్సరం అక్టోబరు తరువాత మాకాయన యేమి పంపలేదు.

ఇంకను ౧౫౦౦ రూపాయిలు నిజాము రాష్ట్రములో వసూలు కావలసి యున్నది. షష్టిపూర్త్యుత్సవము జరిగి రెండేండ్లు జరిగినది. కాబట్టి మాయందు దయయుంచి చందాదారు లీయవలసిన సొమ్ము సరాసరి మాకుగాని లేక శ్రీయుత మాడపాటి హనుమంతరావు పంతులు గారి పరంగాగాని శీఘ్రముగా చెల్లించి మమ్ములను ఋణ విముక్తులను చేయ ప్రార్థించుచున్నాము. సత్యనారాయణగారి జాడా తెలియకపోవుటచేత ౫ వ సంపుటము హనుమంతరావుగారి ద్వారా బట్వాడా చేయబడును.

పాలకోడేటి గురుమూర్తి
షష్టిపూర్తి సంఘ కార్యదర్శి.

లైఫుఇన్స్యూరెన్సు (జీవితబీమా)

పి. సూర్యనారాయణశాస్త్రిగారు

V

తన జీవితమును బీమా చేయించుకొనిన నొక వ్యక్తికి క్రమముగా నెన్నియో లాభములు గోచరించును. ప్రతి సంవత్సరమును దన కనుకూలమయిన చిన్న మొత్తమును కంపెనిలో దాఖలుచేయుట వలన కొంత కాలమున కొక్కసారి ఆస్తి (Cash Estate) ని గూర్చుకొనగలడు. ఇది బ్రతికి యుండినను మరణించినను నెరవేరును. సంసారమున కాధారభూతుడైన నొక యార్జకుడు తనజీవితమును బీమా చేయించుకొని యుండినయెడ కితరమైన యేయాస్తి యుర్పరుప జాలక పోయినను దనకుటుంబ మువ్వలపై యాధారపడి యుండ నక్కర యుండదని యెఱింగి సంతృప్తితో మృత్యువు నెపుడయిన నెదుర్కొనును. కొలది సొమ్ముతో పెద్ద యాస్తి నేర్పరచు కొనుట మొదటి లాభము, మృత్యు వెపుడు తటస్థించినను సంశయములేక సంతృప్తితో మరణించుట రెండవలాభము. ఆకస్మిక ప్రమాదము వలన దమకుగల యాధారము తొలగినపుడట్టి సంతతులు ఎన్నెన్నియో ఖర్చులు తమనెత్తిపైబడి కంటికి నిదుర లేక దుఃఖించు. సంటుంబమునకు కష్టసమయమున నొక పెద్దమొత్తము లభించిన నెంతయో యుపశాంతియు ప్రోత్సాహమును కలుగును. ఆ కారణముననే కంపెనిలో నొకమారు దాఖలుచేసిన సొమ్ము మరల వాడుకొనుటకీయరు. ప్రతి సంవత్సరము నియ్యది తప్పక పెరుగుచుండవలసినదే. బ్యాంకులలో దాచిన సొమ్ము టుగాక ప్రత్యేకసమయమునను నాకర్షణకు గురి యగును. ఒకనూరు కూడబెట్టు సొమ్ము వాడుకొనుట తలపెట్టెనేని వద్దని సామాన్యముగ బూర్తి చేయజాలరు. అందువలన నిర్ణీత కాలములలో నిర్ణీతమయిన మొత్తము నితరత్ర చేకూరుట బహుకష్టము. బీమా కంపెనిలో నటులగాకపోవుటచే నాయవసరమని తలంపబడిన యంశము సంశ్లేషించబడును. పైక మొుంటనుండినచో ప్రత్యంశమును నవసరముగా గన్పించును. పద్ధతి ప్రకారము జీవనము జేయలేనివారికి వేయి రూపాయలు ఖర్చగునని ప్రత్యంశము ముఖ్యాచరణీయముగా దోచును. చేతి బైకములేనిచో నాయవసరమునే సంశ్లేషించుకొనుటకుగాని, యనవసరముగా దాత్కాలికముగ ఖర్చుగణించుటకుగాని యభ్యంతరముండదు. లేనిచో ఋణగ్రస్తుడగును. సాధారణముగా దీనికి వెరచుచు లేనిచో వారికేవిషయము భయము గొల్పునది యుండదనవచ్చును. బీమా మొత్తమునకు వాయిదా తారీఖున కిస్తు చెల్లింపవలసి యుండును. సాధారణముగా వార్షిక, అర్ధవార్షిక కిస్తులకొక నెల గొనరుగడు విత్తురు. అప్పటికి చెల్లింపనిచో నదివరకు జెల్లించియుండిన పైకమంతయు కంపెనివారి పాలైపోయి పట్టారద్దగును. సొమ్ము చేతి యుండినపుడు సంవత్సరము లోపుగ బునరుద్ధరించు కొనుటకు మార్గములు లేకపోలేదు. కాని యవ్వి సుస్థిరాదాయకములు. ఎవరునునష్టము గోరరు. గనుక బ్రతికినవారును సకాలమునకు కిస్తు జెల్లించుచుందురు. బయటినుండిరా అందువల్ల నవారు పద్ధతనుసరించి జీవనము జేయవలసి యుండును. బీమా చేయించుకొనిన తరువాత యయినను, కావున నిప్పటి యాస్తి నేర్పరచుకొనగలుగుట పద్ధతి జీవనము మూడవ నాలుగు లాభము. మరణము వచ్చునది యెవ్వానవచ్చునదియు జెప్పజాలరని లోకోక్తి. ఒకకిస్తు చెల్లించిన తరువాతయినను మృత్యువు వచ్చినరావచ్చును. కాని కంపెనివారికి పట్టాప్రకారము యొప్పుకొనిన మొత్తము చెల్లింపవలసి యుండును. అందువలన చెల్లించిన సొమ్ముకంటె దనవారు పొందు సొమ్ము అనేక రెట్లధికముగా నధికమగును. అకస్మికమయిన మరణమునకు సైతము మృత్యు నష్టము కలిగించుట కవకాశమీయరు. గనుక బీమా చేయించుకొనుట పూర్వము నిత్యావసరమైనది. బీమా మొత్తముగ్ని కాలము, పెళ్లి నానను అన్నదమ్ముల పాల్గొనిగాను ఋణదాతలు దెచ్చు జప్తులకు లోబడదు. కావున తనకక్కరకు వచ్చుటకై భద్రముగా దాచిన నిధివలె నుండును. అట్టి యీ యాస్తికి వడ్డిలెక్క జూచుకొనరాదు. పైనజూపబడిన లాభములే యొసడ్డినెన మించజాలును. వడ్డీయాశ మొదలు జేరమునని పెద్దవడ్డీలకు ఋణమిచ్చిన యసలు మొత్తము సైతం రాబట్టుకొనుటకు ఋణప్రదాతలెన్ని యిక్కట్టుల పాలగుచున్నారో మనము ప్రత్యక్షముగా గాంచుచున్నాము. కోర్టెక్కి మచ్చరమున వ్యాజ్యమాడి తెలిపైము బొంది లెక్కజూచి కొనిన దనకైన ఖర్చులు పోను, మిగిలినదసలేయగును. కావున బీమాలో గల పైని పేర్కొన్న విషయముల నన్నిటి యందగల యిబ్బందిని తొలగించు సుఖముగా స్వకసుముగా ఆస్తికూర్చును.

విజ్ఞాన గ్రంథాలయము

పెద్దమందడి

ఆర్యవర్యులారా!

ప్రజలయొక్క విద్యాజ్ఞానాభివృద్ధులకు పాఠశాలలును పుస్తక భాండాగారములు నుపకరించు సంగతి సర్వజన విదితము. పాఠశాలలను నెలకొల్పుటకు ధన సహాయమెక్కువగా కావలసియుండును. ప్రస్తుతము, మాచే నీ గ్రామమున నొక గ్రంథాలయము స్థాపింపబడినది. దీని నభివృద్ధి పరచి ప్రజలకు జ్ఞానాభివృద్ధి నొనర్చుటకు, శ్రీమంతులును విద్యాభిమానులును, పత్రికాధిపతులును ఆగువారలను తోడ్పడుటకు నే విధముల ప్రార్థించుచున్నారము.

చందావివరములు

మహారాజపోషక చందా	సం॥కు రు	౧౫—౦—౦
రాజపోషక చందా	,,	౬—౦—౦
పోషక చందా	,,	౩—౦—౦
సహాయ చందా	,,	౧—౮—౦
సాధారణ చందా	,,	౦—౧౨—౦

ఈ క్రింది విలాసమునకు మీ యిష్టమైన చందా బంప ప్రార్థితులు

శ్రీవిజ్ఞాన గ్రంథాలయము
పెద్దమందడి గ్రామము
టపాఖాన వనపర్తి
జిల్లా మహబూబ్‌నగర్
(నైజాం)

విధేయుడు
వై. నరసింహస్వామి
(సెక్రటరి).

జాబులు

మున్నూరుకాపు మహాశయులకు

ఒక విజ్ఞాపన

గత సంవత్సరము వైశాఖమునందు చేరిన విద్యార్థులకు ధనసహాయము చేయుటకుగాను, ఒక నిధిని స్థాపించు నుద్దేశముతో ఒక మహాజనసభ సికింద్రాబాదు యందు దివాన్ బహద్దరు సేటు రాంగోపాలు గారి థియేటరులో సమావేశ పరుపబడెను. ఆ సభకు అనేకులు పలుచోటులనుండి విచ్చేసి యుండిరి. సంఘము బాగుపడుటకు విద్యయే ప్రబల సాధనమని యొప్పుకొనిరి. అభిమానులైన వారలు సుమారు రూ. ౭౦౦౦ పైగ మొత్తము నిచ్చుటకు వాగ్దత్తము చేసిరి.

కాని హైదరాబాదు నివాసులగు కొందరు, పట్టణమునుండి అనేక ప్రముఖులైన వారలు రాలేదనిన్ని, హైదరాబాదులో కూడ ఒకసభ చేయవలయునని కోరిరి. వారలయిష్ట ప్రకారము ఒకసభ ఫీలుఖానాలో సమావేశ పరుపబడెను. కాని సభకు జనులు రానందున యెట్టికార్యము జరుగలేదు. అటు తర్వాత ఈవిషయమై యెట్టికదలిక కానరాలేదు.

ఈ సంఘపువారలు హైదరాబాదు పట్టణమందే సుమారు ౨౦౦౦౦ జనులు కలరు. అందులో అనేక సాహుకార్లు, వర్తకులు, కంట్రాక్టర్లు, ఉద్యోగస్థులు కలరు కాని అంగట్లో అన్నియున్నవి అల్లుని నోట్లో శనియున్నది. అను రీతిగ ఇట్టిగొప్పసమూహము వారు ముఖ్యమైన విషయమునకు ఉపేక్షభావము వహించుట మిక్కిలి విచారకరము.

కాన ప్రియసోదరులారా, పనులతోనే కాలము గడుపక తలపెట్టిన కార్యమును కార్యరూపకముగ తెచ్చుటయే పురుషార్థ లక్షణము. ప్రస్తుతము వాగ్దత్తము చేయబడిన మొత్తము ధనముతోనే కార్యము ప్రారంభించుట ఉచితము.

ఈవిషయము విద్యావంతులైన యౌవనులు తమ అమూల్య కాలమును వ్యయపరచిన యడల సంఘమునకు గొప్పసేవ లొనర్చిన వారగుదురు.

ఒక సంఘాభిమాని

కమలాపురము

ఆంధ్రభాషా నిలయ కార్యనిర్వాహకుల సముఖమునకు

బ్ర శ్రీ. ముదిగొండ బుచ్చయ్యలింగ శాస్త్రి గారి ప్రోత్సాహముచే స్థాపింపబడిన పై గ్రంథాలయమునకు ప్రథమ సంవత్సరము ముగిసి విభవ సంవత్సర చైత్ర శు॥ ౧॥ నుండి ద్వితీయ వత్సర మారంభమైనది. ఆరంభములోనున్న యుత్సాహము కార్య నిర్వాహక వర్గమువారి యందు కనబడుట లేదు. ద్వితీయ వత్సర మారంభమై ౮-౧౦ దినములు గడచినను ఇంతవరకు వార్షికోత్సవము జరుపు ప్రయత్నముగాని ఆలోచనలుగాని జరుగుట లేదు. కనుక కార్య నిర్వాహక వర్గమువారు కేంద్ర సంఘము వారితో ఆలోచించి త్వరలో వార్షికోత్సవము జరిపిన మంచిది. గ్రంథాలయాధికారులు ఈ విషయమున తగు శ్రద్ధ గైకొనెదరని నమ్ముచున్నాను.

ఇట్లు

ఒక గ్రంథాలయాభిమాని

మాతృభాష

ఇప్పటి విద్యా విధానముల ప్రకారము సర్కారువారు మతమును పాఠశాలలలో నొకదానినిగా జేసి యున్నారు. మతబోధన చెప్పుటయు వారివారి మాతృభాషలలో జరుగవలయును. అప్పుడే మత విషయికమైన జ్ఞానము లభించును, మతముపై యుండవలసిన అభిమానము కలుగ వలసిన లాభము కలుగును. కాని ప్రస్తుతము మతమును మాతృభాషలలో గఱపుట లేదు.

హిందువులకు ప్రస్తుతము నేర్పబడు మతము తెలుగులోనో మహారాష్ట్ర భాషలోనో కర్నాటక భాషలోనో వారివారి కనుగుణ్యముగా చెప్పిన బాగుండును. అన్య భాషలలో మతమును నేర్చుకొనుట బాలురకు కష్టముగా నుండును. ఏలయన ఉర్దూభాషలో నేర్పిన మాతృభాషయే బాలుర యధీనములో లేనపుడు ఉర్దూ భాషలో నేర్పుట కష్టతరము. కావున వేర్వేరు జిల్లాలలో బాలకులలోనున్న భాషలలో బాలురకు మతబోధ చేయవలయును.


విద్యాశాఖాధికారులు వలయు నేర్పాటుల చేసి తమ రాజధర్మముల నిర్వర్తించి హిందూ సంఘము నుద్ధరించి పుణ్యము గట్టుకొందురుగాక!

ప్రభుత్వావసరములు పూర్తి జేయును.

ప్రపంచము నందన్ని సంస్థలును డాడ్జి బ్రదర్సు కమ్పెనీయుక్క బండ్లను వశీకరింపును. జమైకాలోని కింగ్స బస్సుకును, టాంబాయిసంఘము, దక్షిణాఫ్రికాలోని కేపుటౌనునందును. ఇండియా శాఖ నాగుపు ఆస్ట్రేలియా మొదలగు ఇతర ప్రముఖ్య శాఖలును ఈ బండ్లను వాడెదరని చెప్పిన తప్పు లేదు.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును బలమైన ఇతర భాగములును యుండుటచే చాల ప్రయోజన కారిగా నున్నది యని తేలుచున్నది. అందుచేత ఇతర రకముల బండ్లకన్న డాజు బ్రదర్సు కమ్పెనీయుక్క బండ్లు చాల మేలైనవియును, తక్కువ వ్యయము యగునవియు, అని చెప్పెదము.

ఇతర వివరములు కోరువారు సమీపము తెలుపు గోరువారును, వివర విజ్ఞాపనమునకు వ్రాయవలయును.



The Car for Today—and Tomorrow

Dodge Brothers Four supports the contention of leading automotive engineers that the car of the future will be comparatively light and of medium wheelbase.

For it will travel rough roads with greater comfort than other cars of its weight, and forge its way through traffic as no larger car can do with safety.

Dodge Brothers motor has always been noted for economy of fuel and oil but in this new Four with the famous "124" motor, oil economy is made more certain by an improved lubrication system and gasoline consumption is reduced one fifth.

బొంబాయి సైకలు అండు మోటారు ఏజెన్సీ లిమిటెడ్.

౯౨, ౯౩, జేమ్సుస్ట్రీటు,

సికింద్రాబాదు (దక్కను.)

DODGE BROTHERS MOTOR CARS

టెలిగ్రాం:—మోటర్ స్టర్సు.

టెలిఫోను నం. ౨౧౮.

కావలెను

గోలకొండ పత్రికా కార్యాలయమునకు ఇద్దఱు తెనుగు కంపాజిటరులు కావలెను. దరఖాస్తుదారులు స్వయముగ మేనేజరుతో మాట్లాడవలెను. జీతము పనినిబట్టి యుండును.

మేనేజరు
గోలకొండ పత్రికాలయము
త్రూపుబజారు
హైద్రాబాదు

REG. No. N. 45.

REG. No. M. 2185

గోలకొండ పత్రిక.

తూప్రుబజారు హైదరాబాదు, దక్కన్.

సంవత్సరము చందా రు. ౭-౦-౦

అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦

విడి పత్రిక ౦-౧-౪

శ్రీయుత

STAMP.

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.